REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 27-10-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 43




ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయాలపై అసంతృప్తిచెందినవారు ఢిల్లీ ప్రయాణంకడుతున్నారు.

# సత్యనారాయణరాజుకు ముఖ్యమంత్రిత్వ వాగ్దానం

## అభ్యర్థుల నిర్ణయంలో అల్లూరి మార్పుకు ఇదే కారణమని వార్త

## ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు గూడా ఇప్పుడే ఒప్పందం?

[మా హైదరాబాదు విలేఖరి]

ఆంధ్ర కాంగ్రెస్ వర్గాలమధ్య ఒక నిర్ణయాత్మకమైన పెద్దమనిషి ఒప్పందం ఒకటి జరిగిందని మా విలేఖరులొకరు కన్నికట్టి బయటపెట్టిన రహస్యాన్ని, (గయోపాఖ్యానం) ప్రదేశ్ ఎన్నికలసంఘం సిఫారసుచేసిన అభ్యర్థుల జాబితా నిరూపిస్తుంది. కేవలం నిరూపించకపోయినా, చాలమట్టుకు బలపరుస్తుంది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిపై ఎనిమిదిమంది కన్నువేసుకుని కూచున్నారు. జ్యోతిశ్శాస్త్రరీత్యా అష్టగ్రహకూటమి అయితే అరిష్టదాయకమైనా అయివుండాలి; లేదా వ్యక్తియోగకారకమైనా కావాలట. కాని రాజకీయ అష్టగ్రహకూటమి ఎలాంటి ఫలితాలనిస్తుందో జ్యోతిశ్శాస్త్రజ్ఞులు ఊహించలేక పోయారేమో!



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించాలనుకుంటున్న వారిలో పి. వి. జి. రాజు, సత్యనారాజు, అల్లూరి, బ్రహ్మానందరెడ్డి, రఘురామయ్య, ఏ. సి. సుబ్బారెడ్డి, సంజీవయ్య, పిడతలరంగారెడ్డిగారలు కొందరేనట. వీరుగాక వీలుగావుంటే ఆ పదవిని చవిచూడాలనుకుంటున్న మరోయిద్దరు చోటా నాయకులు, ఒక రాజకీయ నాటకరంగ వృద్ధుడుగూడా వున్నారు. ఇంతమంది మధ్యలోనుంచి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు, వాన చినుకులమధ్యనుండి, ఒళ్లుతడవకుండా, గుర్రపుస్వారి చేశాడన్న పాండవకనిష్టుడు సహదేవునివలె, తన రాజకీయ వ్యూహరథాన్ని నడిపించుకు పోవలసివున్నది. అందువల్లనే అంతర్యమేమిటో ఎవ్వరికీ చెప్పకుండా, అందరి అంతర్యాలను అవగతం చేసుకుని వ్యూహరచనకు గడంగారు. అది శ్రీ సంజీవరెడ్డిగారి రాజకీయ కాంగ్రెస్ పెద్దరికానికీ, చాతుర్యానికీ ప్రబలమైన 'పరీక్ష' అయినా, అది ఎంతవరకు ఫలిస్తుందో మార్చి నెలకేసి ఎదురుచూడవలసి వుంటుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రిత్వంపై ఆశగలవారందరిని విడివిడిగా కలుసుకొని, ఒకరికి తెలీకుండా ఒకరికి అరచేతిలో వైకుంఠం చూపి, అందరినీ "అదిగో..." అనిపించుతూ రాజకీయ నాటకరంగమును రక్తికట్టించు గారడీ ఆడవలసివుంటుంది. ఈ పరిస్థితి ఎంతవరకు పోయిందంటే, తనకు కాకుంటేమాని, మిగిలినయీపై ఆకాంక్షలెవ్వరూ ముఖ్యమంత్రి పదవినధిష్టించకుండావుండే తారకయోగం చూడమని ఎవరికి వారుగా కోరుకునేస్థితిలోకి పరిస్థితులను రాణించి అందరిచేత, "నీవే తప్ప ఇతఃపరం బెరుగ..." అనేట్లు చేయించుకో గల్గటం మరి అసామాన్య రాజకీయచాతుర్యం కదా?

ఈ చాతుర్యాన్ని గ్రహించిందల్లా అందరి ముఖ్యపల్ల బొప్పిలు కట్టించుకోవలసిన రాయలసీమ నాయకుల ముగ్గురుమాత్రమేనని, ఆ ముగ్గురూ మంత్రి అల్లూరిని యీ 'ఆత్మహత్యాక' మార్గంనుండి తప్పించడానికి ఎంత కృషిచేసినా ప్రయోజనం లేకపోయిందని తెలుస్తోంది. ఈ ముగ్గురికీ వెనుకవైపునుంచి అనేక యితర కారణాలవల్ల మద్దతునిచ్చిన

—కొరవ 12 వ పేజీలో

# శ్రీ రఘురామయ్య పార్లమెంటుకే పోతారా?

## మార్కాపురంలో బాలిరెడ్డి అభ్యర్థిత్వానికే బలం

[మా హైదరాబాదు విలేఖరి]

అల్లూరి వర్గీయులమధ్య కుదురుతున్న రాజీవ్యవస్థలో తమ ప్రాముఖ్యత తగ్గిపోతున్నదని గ్రహించుకున్న ఉప రక్షణమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అసెంబ్లీరంగాన్ని వీడి, తిరిగి పార్లమెంటుకే వెళ్ళదలచినట్లున్నూ, పార్లమెంట్ టిక్కెట్టే యిప్పించాలని ఎన్నికలసంఘాన్ని కోరినట్లూ తెలిసింది.

వారికోరికను అంగీకరించేట్లయితే శ్రీ రఘురామయ్యకు గుంటూరు, శ్రీ మద్ది సుదర్శనంకు ఒంగోలు, తెనాలి శ్రీ ప్రసాద్‌కు పార్లమెంటరీ టిక్కెట్లు యివ్వనున్నారని తెలుస్తోంది.

కృష్ణాజిల్లాలో విజయవాడ పార్లమెంట్ సీటు రిజర్వ్ కానున్న ప్రముఖ ఆంధ్ర యువజననేత శ్రీ కె. యల్. రావుకు, గుడివాడసీటు శ్రీ బలరామకృష్ణయ్యకు సిఫారసు చేస్తారట. రాజమండ్రి పార్లమెంట్ సీటుకు కల్నల్ రాజాను ఉండమని కోరుతున్నారు కాబట్టి అక్కడ లింగరాజా గారికి సున్న చుట్టవచ్చును. మార్కాపురం పార్లమెంట్ సీటు శ్రీ ఉస్మాన్ అలీఖాన్ కివ్వాలని ఏ. సి. అంటున్నా, ఆయనమాటను బ్రహ్మానందరెడ్డిగారే పడనియటంలేదట. ఆసీటు బాలిరెడ్డికివ్వాలనే అభిప్రాయం ఒకటి బాగానే బలం చేకూర్చుకున్నది.

బందరు పార్లమెంటుసీటు మండలివారు తమకువద్దని, అవనిగడ్డ అసెంబ్లీ టిక్కెట్టు తమకిచ్చి, చల్లపల్లి రాజాకు బందరుఅసెంబ్లీనిచ్చి, రాళ్ళపల్లి అచ్యుతరామయ్యను బందరు పార్లమెంట్‌కు మార్చాలని కోరుతున్నారు. కాని యీ రాజకీయ తంత్రాన్ని చల్లపల్లి వ్యతిరేకిస్తున్నారు. అవనిగడ్డసీటు రాజాకివ్వనిచో కృష్ణా గుంటూరుజిల్లాలలో స్వతంత్రపార్టీ కాగాలకు దేయోగం వుంటుందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.


## మంచి అవకాశము

**10-10-61 తేది నుండి గిఫ్ట్ కూపన్ల పద్ధతి**

నిర్మల స్పెషల్ కాఫీపొడి ప్యాకెట్లు మూడు సైజులలో గిఫ్ట్ కూపన్లు వేయబడును. కనుక వాడుకదార్లు యీ క్రిందివిధముగా కూపన్లు ఇచ్చినవారికి ఒక యిండియన్ పైలట్ పేనాగాని లేక యిండియన్ యెవరెడి బ్యాటరీలైటు (2 సెల్సుతో వున్నది.) గాని ఉచితముగా యివ్వబడును.

| | | | |
|---|---|---|---|
| 400 | గ్రాముల | కూపన్లు | 25 |
| 200 | ,, | ,, | 50 |
| 100 | ,, | ,, | 100 |

యీప్రకారం కూపన్లు యీ క్రింది అడ్రసుకు పంపవచ్చును.

గ్రాము : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు




## ● ప్రచారపు శీతలయుద్ధంలో దెబ్బతిన్న క్రూషోవ్
## ● సౌభాగ్యము, నిరంకుశ ప్రభుత్వము సర్వదా సహజీవనం చేయగలవా?

క్రూషేవ్ యొక్క శాంతివాదానికి గొప్ప పరీక్ష ఎదురయింది. ఎవటివారితో లేదం అదదానికి విలువుంటుందని ఆయన అణ్వస్త్ర ప్రయోగాలను తిరిగి ఆరంభించాడు. స్వల్పంగా ఆ కార్యక్రమం ముగిసింది. కాని, ఇకంత్రా అత్యధికమైన నష్టం కలిగింది. ప్రచారపు శీతల యుద్ధంలో రష్యానియంత దెబ్బతిన్నాడు.

ఘనసీమకు ముఖ్యమైన ఉంక్రమణ అణ్వస్త్ర ప్రయోగాలను వెంటనే రష్యా ఆపి వేయవలెనని కోరినాడు. ఐరాసలో ఇండియా తెచ్చిన తీర్మానం ప్రకారం, కత్తులం, ఇరువైపుల ప్రయోగాలు ఆగిపోవలెను. డెన్మార్క్, నార్వే, స్వీడన్, జపాన్, మరియు రెండుదేశాల ప్రతినిధులు ఐరాసలో ప్రతిపాదించిన తీర్మానం ప్రకారం క్యూరకడి రష్యా తిరిగి ప్రయోగాలను చేయడాన్ని ఆక్షేపించవలసివుంది. ఈజిప్టు అభిప్రాయం కూడ రష్యా కొందరకడిందనే ధోరణిలో ఉన్నది. ఈవిధంగా, రష్యానియంత తన చర్యను గూర్చి, ఇరుకున బడి సమర్థించుకో వలసివచ్చింది.

ప్రస్తుతము ప్రయోగాలను గూర్చి నాలుగు రకములైన వాదములున్నవి. రష్యనులు జపిరంగ ప్రయోగాలు మానకపోతే తాము అదే విధంగా చేసెదమని అమెరికన్లంటున్నారు. ఇంతకంటే, ఇంకొకవిధంగా అమెరికనులు ప్రకటించవుండవచ్చును. సత్యాగ్రహి తోరో (గాంధీకి గురుతుల్యుడు) వంటివారు ఆదేశములో ఉండిఉంటే, రష్యనులు ప్రయోగాలు ఆరంభించినప్పటికీ తాముమాత్రము ఆవారిని పోదలచుకోలేదని అమెరికనులు చెప్పెడి వారు. కత్తులం ప్రకంత ప్రజాభిప్రాయపు ఒత్తిడి అత్యధికమై, రష్యనులు తమతత్వను తాము దిద్దుకొనేవారు. కాని అమెరికనులు పుణ్యపురుషుల నాయకత్వమున గాక, రాజకీయ వేత్తల, మిలిటరీవేత్తల పలుకుబడిలో ఉన్నారుగనక, వారు గొప్పతనము చేయజాలక పోయిరి.

రష్యనులు సహజీవన సిద్ధాంతమును లేవ లను ఒక యుక్తియుక్తమైన మార్గముగా పరిగణించుచున్నారుగనక, వారు ప్రయోగాలను సంపూర్ణమైన ఆయుధ విసర్జనకు ముడిపెట్టి వాదించుచున్నారు. ఈ వాదాన్ని లోకం మెచ్చలేదు.

ఇక మూడవమార్గము ఐరాసలో అనేకదేశాలు ప్రతిపాదించినది. ఇది సకారాత్మకమైనది. దానివలన ఆశేషాలు ఎక్కువ కాగలవు.

నాల్గవమార్గము నెహ్రూ సూచించినది. దానినే ఐరాసలో ఇండియా ప్రతిపాదించినది. ఇందులో ఖండనమండనలు లేవు. అత్యవసరముగా ప్రయోగములను ఆపివేయవలెనని అది కోరుచున్నది. ప్రస్తుతము కావలసినది వాతావరణంలో మృత్యుధూళిని వెదజల్లే ప్రయోగముల ఆపుదల! రష్యా 50 మెగటనుల అణ్వస్త్ర ప్రయోగాన్ని వాతావరణంలో చేయదలచిందని తెలిసి, భయకంపితులై అనేకులు ఆట్టి ప్రయోగాన్ని ఆపుదలచేయవల సిందని ప్రాధేయపడుతున్నారు. ఈ సంకల్పం అచ్చులో వెల్వడేలోగా, దాని కర్యవసాన మేమగునో చూడవలసియున్నది.


◆ ◆ ◆

రష్యానియంత తానిదివరకు ప్రకటించిన కార్యక్రమాన్ని తన పార్టీ 22 వ మహాసభ చేత ఆమోదింపచేసుకున్నాడు. తాను ఎదిరించిన పార్టీ నాయకులచర్యలను ఈ మహాసభ ఖండించినది. టిటో సీమతో ప్రభుత్వ స్థాయిలో మంచి సంబంధముండవలెనని ఆ మహాసభ తీర్మానించినదికాని, దాని స్వతంత్రపోకడను రివిజనిజముక్రింద జమకట్టి ఎర్రటిదేశాలు ఎదిరించవలెననికూడా మహాసభలో తెలియచేయబడినది. రష్యాలో 20 ఏండ్లలో కమ్యూనిజము తేవలెనని క్రూషేవ్ కట్టుకట్టినాడు. ఈయన పట్టుదల ప్రశంసనీయమేగాని, నిజం చెప్పవలసివస్తే ఏ దేశంలో కమ్యూనిజము 20 ఏండ్లలో కాదు గదా, రెండువందల ఏండ్లలోకూడ అవతరించజాలదు. కమ్యూనిజములో సర్వోదయము వలెనే ప్రభుత్వము నామమాత్రంగా ఉంటుంది. ప్రభుత్వం ఉన్నదా లేదా అన్నట్లుంటుంది. ప్రపంచమంతా ముఖ్యంగా అమెరికాలో, యూరపులో సంపూర్ణంగా సోషలిజం వచ్చినప్పుడు కమ్యూనిజము అవతరణ సాధ్యంకావచ్చును.

కాని ఆర్థికరంగా విషయంలో తగాదా పడిన రష్యా, చైనాల ధోరణిబట్టిచూస్తే ప్రపంచమంతట సోషలిజమువచ్చినా, స్పర్థలు ఉండవచ్చుననీ, ఆ స్పర్థలను సాధించుకొన దానికి ప్రభుత్వాలు బలవంతమైనవి ఉండక తప్పదని తోస్తుంది. అయినప్పటికీ, కేంద్రీకృత వ్యవస్థద్వారా కార్యసాధనచేయు సోషలిజముగాని, వికేంద్రీకృత వ్యవస్థద్వారా కార్యసాధనచేయు సర్వోదయంగానీ ప్రపంచవ్యాప్తమైనప్పుడు, ప్రభుత్వపాత్ర అత్యల్పం కావడానికి వీలున్నది.

ఈలోగా క్రూషేవ్ కట్టుదలవలన సైబీరియా సస్యశ్యామలమై, బ్రహ్మాండమైన పారిశ్రామిక కేంద్రమై రష్యా ప్రభుశక్తిని అభివృద్ధి చేయగలదు. ఈ 20 ఏండ్ల కార్యక్రమ మువలన అద్భుతంగా అభివృద్ధిని పొందగల రష్యాలో నాస్తికముగా, సా. ఘనముగా ఎట్టియూస్వేచ్ఛ నామమాత్రంగా తెలియదు. స్వా

—తరవ 11 వ పేజీలో


ఐక్యరాజ్యసమితి సమావేశంలో గత 25 తేది కెనెడీ ఉపన్యసించినప్పటి చిత్రం. ఖాళీగావున్న కీ. శే. డాగ్ హేమర్ షెల్డ్ స్థానాన్ని చిత్రంలో చూడవచ్చు.

# పరికరాలులేని కాలేజీలు ఆస్పత్రులు నిష్ప్రయోజనం

## నెల్లూరుజిల్లా వైద్యమహాసభలో డాక్టర్ రంగాచార్యులు ఉద్ఘాటన : రక్తదాతకు సన్మానం

నెల్లూరుజిల్లా వైద్యసంఘం (ఐ. యమ్. ఏ. నెల్లూరుజిల్లా బ్రాంచి) ఇరువదినాల్గవ వార్షికోత్సవం ఈ నెల 22 తేది, వి. ఆర్. కాలేజి ఆవరణంలో జయప్రదంగా జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఢిల్లీ) ఉపాధ్యక్షులు డాక్టర్ కె. రంగాచార్యులు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా వైద్య సంఘాధ్యక్షుడు డాక్టర్ కె. ప్రకాశరావు అధ్యక్షత వహించారు. పట్టణమందలి, జిల్లా వివిధ ప్రాంతాలనుండి చాలమంది డాక్టర్లు వచ్చి పాల్గొన్నారు.

డాక్టర్ రంగాచార్యులు, తనప్రారంభోపన్యాసంలో, యిటీవల వైద్యవృత్తిలో ప్రభుత్వం జోక్యం కల్పించుకొని, చిన్నతరహాలకు వైద్యులను శిక్షించేవరకు పరిస్థితి విషమించిందనీ, కాబట్టి అమెరికా పద్ధతిపై మనదేశంలో కూడ 'మెడికల్ డిఫెన్సు కౌన్సిల్' ను, జిల్లా రాష్ట్రస్థాయిలో నెలకొల్పవలసిన అవసరమెంతైనా కలదని చెప్పారు.

నగరం డాక్టర్లనేకమంది నిష్ప్రయోజన కరమనీ; నర్సింగు హోములకు, డిస్పెన్సరీలకు ఫార్మసీ చట్టాన్ని వర్తింపచేస్తే ప్రైవేట్ డాక్టర్లు నష్టపోవలసివస్తారని డాక్టర్ రంగాచార్యులు అన్నారు.

మెడికల్ కాలేజీలు, క్రొత్త ఆస్పత్రులు నెలకొల్పినంతమాత్రాన లాభంలేదనీ, వాటికి ముఖ్యంగా అవసరమైన పరికరాలు సమకూర్చాలనీ, అందుకు తగిన విదేశీమారక ద్రవ్యాన్ని లభింపచేయాలనికూడ చెప్పారు.

తృతీయ ప్రణాళిక మొత్తంలో నూటికి 15 వంతులు, వైద్య ఆరోగ్య కార్యాలకు కేటాయించాలని ప్రణాళికా సంఘాన్ని కోరగా, వారు 12 వంతులే (రు. 340 కోట్లు) కేటాయించినట్లు వెల్లడించారు.

డాక్టర్లకు తగిన సౌకర్యాలు కల్పిస్తే, వారు గ్రామాలకు తరలడానికి సిద్ధంగా వున్నారని డాక్టర్ రంగాచార్యులు హామీయిచ్చారు.

### రక్తదాతకు సన్మానం

ఈ సందర్భంలో 'రక్తదాత' శ్రీ యస్. వి. నరసింహారావుగారికి నెల్లూరుజిల్లా వైద్య సంఘంవారు సన్మానంజరిపారు. శ్రీ నరసింహా

—తరవ 11-వ పేజీలో.

For Effective Economic & Easy Control of
Pests & Diseases on Crops use

MICO

Pesticides & Fungicides


*Formulations Based on:*

D. D. T., B. H. C., Lindane, Endrin, Chlordane, Heptachlor, Malathion, Trithion, Copper, Compounds & Sulphur

—: CONTACT :—

**The Mysore Insecticides Company**

31-A, North Beach Road :: Madras-1



# * మితిమీరుతున్న కనిగిరిపంచాయతీ అక్రమాలు
# * శ్రీ గోపాలరెడ్డికి పూటుకూరు రైతుల వినతి
# * మల్లాం మిడిలిస్కూలు ప్రారంభోత్సవము
# * గూడూరు తాలూకాలో 888ఎకరాల పంపకం
# * బట్టేపాడులో పదేళ్ల బాలిక మానభంగం

కనిగిరి పంచాయతీ అక్రమాలు

ఈ పంచాయతీలో వర్గదృష్టితో జరుగుతున్న అక్రమాలనుగూర్చి ఇదివరలో వివరించాను. పోనుపోను ఇవి ఎక్కువవుతున్నవే గాని, తగ్గుటలేదు. ప్రతిపక్షీయుల కోర్కెలు కల్పించుకోనందువ, అనేక అక్రమాలు ప్రజలకు తెలియుటలేదు. ప్రతిపక్షంవారిని భాగరు చేయడంలేదని, పలహాలు వినడంలేదని, కరకు వీరి వ్యతిరేకతను, అశేషకులకు సమూరు గూడా చేయురని, కావున వారు నిరుత్సాహంతో పయోకాలకుపోవడంగూడా మాని వేస్తున్నారని, దానితో అధికారపార్టీ ఆడింది ఆటగావున్నదని అంటారు.

లోగడ పంచాకేతులతో రూ. 1500 ల ఖర్చుతో 31 చెత్తతొట్లు చేయించారు. ఈ మధ్య వాటిస్థానంలో సిమెంటుతొట్లను పెట్టి, ఆ పంచాకేకలతొట్లను ఒకసభ్యునికి వుచితంగా ఇచ్చారని తెలుస్తున్నది.

తమకు ఎన్నికలలో వ్యతిరేకంగా పనిజేసినవారి వృత్తిపన్నులు అర్ధసంవత్సరానికి రూ 6 లు, రూ 12 లు వున్న వాటిని రూ 75 లకు రూ 100 లకు పెంచారు. అదే, అధ్యక్షునికి ఒక్క రూపాయి, వారి అనుయాయులకు రెండురూపాయల మొదలు 6 వరకు, ఒక్కరికిమాత్రం రూ 12 లు మాత్రం విధించబడినది.

గ్రామంలోని కొన్ని రోడ్లకు తక్కున రివిట్మెంటుచేయుటకు తీర్మానించి, పని ప్రారంభించి అధ్యక్షుని యింటివరకు చేసి, అచ్చట వారికి కావలసినవారి అక్రమణలు వున్నందున, అచ్చట నిలిపివేశారు.

తమవలరాయుడు దిగుడు బావిని చేద బావిగామార్చి, ఆ స్థలంలో చెట్లు వేయాలని పాతపంచాయతీ సంకల్పించింది. కాని ప్రస్తుత సభ్యులలో ఒకరు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని, ఇల్లు నిర్మించుకొంటున్నాడు.

లోగడ రోడ్లు, లైట్లు, రేడియోలు పెట్టుటకు తీర్మానములు చేస్తే, ఇప్పటి అధికారులు ప్రత్యర్థుల వార్డులలోమాత్రం అవి అమలుజరగకుండా నిలిపారు.

ఈవిధంగా చెప్పదలిస్తే ఎంతో అక్రమాల గ్రంధంవున్నది. ఇవంతా స్వార్థపరులైన ఒక సభ్యునివల్ల జరుగుచున్నదని ఆరోపిస్తారు. కాని విద్యాధికులైన అధ్యక్షుడు, ఇతర సభ్యులు యేమిచేస్తున్నారని నా ప్రశ్న. ఈ పరిస్థితులు కొనసాగడం వారికే కళంకం. ఇకనైనా విద్యావంతులైన అధ్యక్షుడు, సభ్యులు తమకు సంబంధంలేదని తప్పుకోకుండ ఈ అక్రమాలను నివారించాలని కోరుచున్నాము. రేట్ పేయర్సు సంఘాన్ని నెలకొల్పి వీటిని నిరోధించే ప్రయత్నం వున్నది. స్థానిక సంస్థల శాఖకూడా ఈపంచాయతీని పరిశీలించడం అవసరం. —ఒక పౌరుడు.

పూటుకూరు రైతుల వినతి

17 తేది కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖామాత్యులు డాక్టరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వచ్చినపుడు గ్రామరైతులు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

పూటుకూరు కనిగిరి రిజర్వాయరుకు 20 మైళ్ళదూరాన వున్నందున నీటిపంపకం సక్రమంగాలేదని, ఈ సప్లయి ఛానల్‌ను రిమాడలింగ్ చేయించి ఈ కొరతను తీర్చవలసిందని; రిజర్వాయరుక్రింద అన్ని గ్రామాలరైతులకు వలెనే రెండవపంట సౌకర్యం కల్పించవలసిందని; సెక్షన్ ఆఫీసరు కార్యాలయాన్ని కొడవలూరులోగాక అన్నారెడ్డిపాలెంలో ఏర్పాటు చేయవలసిందని; తుంగచెర్వు బ్లాకు భూములనుండి మురుగుకాల్వను త్రవ్వించి, పేదవారికిచెందిన 300 ఎకరాలను రక్షించవలసిందని వినతిపత్రంలో కోరారు. —ఓ. వి.

—కొరవ 8 వ పేజీలో

## కనిగిరి రిజర్వాయరు

—o—

ఈ పేరు తమకు నష్టదాయకంగా వున్నదని శ్రీ మౌలాసాహెబ్

కోవూరుతాలూకాను సుసంపన్నం జేస్తున్న రిజర్వాయరుకు తమ తాలూకా అయిన కనిగిరిపేరు పెట్టుకున్నందున తమకు తీరని నష్టం కల్గుతున్నదని, తమ తాలూకా వెనుకబడిన పరిస్థితిని గూర్చి, దుర్భిక్షాన్ని గూర్చి ఎవ్వరికిచెప్పుకోబోయినా 'అంత పెద్ద రిజర్వాయరు వున్న మీకేమి? అంటున్నారని, ఆ రిజర్వాయరు తమతాలూకాది కాదని చెప్పుకోడంతో సరిపోతున్నదని, అందువల్ల కనిగిరి రిజర్వాయరు అని కాకుండ, పేరుమార్చడం అవసరమని; కనిగిరి వాసి, ఉదయగిరి శాసనసభ్యులైన శ్రీ షేక్ మౌలాసాహెబ్ అన్నారు.

పేరువల్ల కనిగిరికి నష్టంజరిగినా జరగకపోయినా, కోవూరులోవున్న రిజర్వాయరుకు కనిగిరిపేరు వుండడం అసంగతంగా కనబడుతుంది. దీనిపేరు మార్పునుగూర్చి పి. డబ్ల్యు. డి. శాఖ ఆలోచించడం బాగుంటుంది.

# ఇతర జిల్లాలు

## గుంటూరు అస్పత్రి సంఘటనపై దర్యాప్తు

గుంటూరు జనరల్ అస్పత్రిలో యిటీవల పుట్టిన శిశువు కుక్కలపాలై దుర్మరణంచెందిన విషాద సంఘటనపై దర్యాప్తు చేయించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సందర్భంలో రాష్ట్ర వైద్యశాఖాధికారి గుంటూరు వచ్చి విచారణజరిపి, ఆడనర్సునొకామెను సస్పెండుచేసిపోయారు.

పుట్టిన 12 గంటలకే యీ శిశువు కుక్కపాలైందట. అర్ధరాత్రివేళ కుక్క వార్డులో ప్రవేశించి, ఉయ్యాలలోవున్న ఆ పసికందును నోటకరచుకొని మెట్లెక్కి మేడమీదకు వెళ్లిందని, ఒకచోటపెట్టి తింటూవుండగా ఒక డాక్టరు ఆవైపు వెడుతూ చూచారని, కాని అప్పటికే సమయం మించిపోయిందని తెలుస్తున్నది.

ఈదుస్సంఘటనజరిగినప్పుడు ఇన్‌చార్జిలో వున్న ఆడనర్సు ఆసమయంలో అక్కడలేదనీ, ఓ కానొక అర్జెంటుకేసువిషయంలో ఒక డాక్టరువద్దకు 'మెమో' యిచ్చిరావడానికి ఆమెను పంపారనీ, కాని కొంతమంది యితర నర్సులు, తదితరులు ఆ సమయంలో వార్డులో వున్నారని తెలుస్తున్నది.

—కొరవ 9-వ పేజీలో.

# నాగార్జునసాగర్ రెండవదశ

—★—

## గుల్హాతీ కమిషన్ వద్దకు రాయబారం రావలసిందిగా జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి ఈ క్రింది ప్రకటన గావిస్తున్నారు—

"గుల్హాతీ కమిషనుగూర్చి వస్తున్న వార్తలు ఆందోళనను కల్గిస్తున్నవి. నాగార్జునసాగరం రెండవదశకు వారు వ్యతిరేకులని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్వరూపాన్ని వారు ఆమోదించడంలేదని వగైరా వదంతులు వినిపిస్తున్నవి. ఇవి ఎంతోకాలంగా నాగార్జునసాగరం కుడికాల్వ కొరకు ఎదురుచూస్తున్న నెల్లూరుజిల్లా వాసులకు, ముఖ్యంగా ఉత్తర మెట్టతాలూకాలవారికి తీరని ఆశాభంగాన్ని కల్గించగలవు. కావున నాగార్జున సాగరం రెండవదశకు భంగం కలుగకుండా, శ్రీశైలానికి చిన్నచూపులేకుండా చూచుకోవలసిన అవసరం ఏర్పడింది. వీటిరెంటి విషయంలో ప్రజలకు అన్యాయం జరుగకుండుటకు నవంబరు 3 తేది నాగార్జునసాగరంకు వస్తున్న గుల్హాతీ కమిషన్ వద్దకు జిల్లాకాంగ్రెస్ పక్షంగా నేను, మరికొందరు శాసనసభ్యులు రాయబారం పోతున్నాము. జిల్లాలోని ప్రజాసంస్థలు, ప్రముఖులు, రైతులు ఈ రాయబారంలో కలిసి, మనవాదానికి బలాన్ని చేకూర్చవలసిందిగా కోరుతున్నాము. రాదలచినవారు నవంబరు 2 తేదికే అచ్చటికి చేరవలసిందిగా కోరుతున్నాము."


## తిన్నదంతా విటమినులే!

* * * * * *

| | |
|---|---|
| అఫ్రికాడ్సు - | స్పెషల్ బ్రెడ్ - |
| ఆత్తిపండ్లు - | డ్రాక్షబన్ - |
| చెర్రిఫ్రూట్సు - | బ్లమ్‌కేక్ - |
| పెద్దద్రాక్ష - | బటర్‌బిస్కు - |
| బాదం - అక్రోట్ - | క్రీమ్‌రోల్సు - |

(Tel : 294)

పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ

(షో రూము & రిటైలుసేల్సు)

సుబేదారుపేట ★ నెల్లూరు

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర



